01ATP18F_01ATP18F.qxd 18-10-2023 PM 10:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 19 అక్టోబర్ 2023 పేజీలు : 04

# కరెంటు కోతలతో ఇబ్బంది పడుతున్న రైతన్నలు..?

- పంట ఎండిపోతుందని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించని అధికారులు
- రైతుల పార్టీ అనిచెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం రైతులకు విద్యుత్ ఎందుకు అందించడం లేదు
- గిట్టుబాటు ధర కల్పించలేదు.. కనీసం కరెంటు కల్పించండి..
- మట్టి అమ్ముకోవడంలో ఉన్న శ్రద్ధ రైతులకు కరెంటు అందించడంలో ఎందుకు లేదు
- సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి ఉద్యమం చేపడుతాం - టీడీపీ సీనియర్ నేత పిజెఆర్



రైతులతో మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి



**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో**

కరెంటు కోతలతో పండించిన పంట ఎండిపోతోందని, రైతన్నలు పడుతున్న బాధలు అధికారులకు ప్రజాప్రతినిధులకు కనపడలేదా అని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. పామిడి మండల విద్యుత్ ముఖ్య కార్యాలయం నుంచి అనుసంధానమైన ఎద్దులపల్లి గ్రామంలో ఉన్నటువంటి సబ్ స్టేషన్ నుంచి సరఫరా అయ్యే రామగిరి ఫీడర్ లైను విద్యుత్ సరఫరాలో రైతులకు బ్రతికున్నంగానే నరకం చూపిస్తున్నారన్నారు. ప్రతిరోజు ప్రతి పఅర్ధగంటకి కరెంట్ కట్ చేయడం వల్ల కొద్దిపాటిగా సాగు చేసుకుంటున్న పంటలన్నీ ఎండు ముఖం పట్టాయని, ఈ అధికారులు నిర్లక్ష్యం వల్ల పళ్లతోటలకు చాలీచాలని నీటితో వృక్షాల ఘోషను చూడలేని పరిస్థితిలో రైతులకు కన్నీరు మున్నీరు అవుతూన్నరని పెరుమాళ్ల జీవానందరెడ్డి అన్నారు. రైతన్నలు అధికారులకు ఫోన్ చేసి వారి గోడు విన్నవించుకున్నప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఎలాగూ కల్పించలేదని కనీసం కరెంటన్న రైతులకు అందించండన్నారు. పోలీస్‌యాక్టు పేరు చెప్పి రైతన్నల సైతం భయభ్రాతులకు గురి చేస్తున్నారన్నారు. రైతన్నలకు నాణ్యమైన 9 గంటల కరెంటు సరఫరా చేస్తామని ప్రగల్బాలు చెప్పి ఈ రోజు కరెంటు సబ్‌స్టేషన్‌లో వచ్చే ఫ్లెక్స్ వల్ల మోటార్ల స్టార్టర్ పెట్టు కాలిపోతుంటే రైతన్నలు తమ భార్యల మంగళసూత్రాలన్నీ సైతం తాకట్టు పెట్టి ఈ రోజు రిపేర్లు చేయించుకుని కరెంటు కోసం ఎదుచు చూసేపరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు ఎప్పుడు పోతుందో తెలియదు, వచ్చిన కరెంటు కనీసం మూడు నుంచి నాలుగు గంటలు నిరవధికంగా వస్తే పంట పొలాలు నీటి పారుదలకు అనుకూలంగా ఉటుంది కానీ ప్రతి అర్ధగంటకు గంటకొకసారి కరెంట్ పోవడం మరీ తిరిగి ఎప్పుడు వస్తుందో తెలియని వైనంతో రైతన్నలు బిక్కుబిక్కుమని వాళ్ల జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. రైతన్నల పొలాల పక్కన ఉన్న ఇసుకనుగాని అదే విధంగా కొండ గరుసులకు కానీ అమ్ముకోవడానికి చూస్తున్న శ్రద్ధ రైతన్నలకి నాణ్యమైన కరెంటు సప్లై చేయడంలో చూపించకపోవడం చాలా బాధాకరం. ఎందుకంటే రైతన్నలు ఈ నాయకులకి ఈ ఆఫీసర్లకి లంచాలు ఇవ్వలేరు. కాబట్టి ఈ రైతన్నల నుంచి వీళ్లకి ఎటువంటి లాభం ఉండదని ఈ కరెంటు సమస్య మీద పూర్తిగా అశ్రద్ధ వహించడంచాలా బాధాకరమం. పేరుకు మాత్రమే రైతుల పార్టీ అని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. పంట పండిద్దామంటే కరెటు ఉండదు. పండిన పంటను అమ్ముదామంటే గిట్టుబాటు ధర ఉండదు, నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు, గిట్టుబాటు ధరలు లేక కరెంటు లేక రైతులు నరకం అనుభవిస్తున్నారన్నారు. 140 కోట్ల జనాభాకు కడుపు నింపుతున్న రైతన్నలకే ఈ భ్రుత్వం ఈ నాయకులు ఈ అధికారులు చూపిస్తున్న ప్రతి కష్టం ఏ రైతన్న మొరవడని రైతన్నల శాపం కచ్చితంగా ఈ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ పతనానికి శాసనమవుతుదన్నారు. విద్యుత్ తీగల సమస్య ఉందంటే నమ్మొచ్చుకానీ ఈ సమయంలో కూడా రైతులను ఇలా మోసం చేయడం సరి కాదని నాయకులతో కట్టుకుని తిరుగుతున్న ఈ అధికారులకు కచ్చితంగా బుద్ధి చెప్తామని పెరుమాళ్ల జీవానందరెడ్డి అన్నారు. రేపటి నుంచి రైతులకు అందాల్సిన తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా అందకపోతే కచ్చితంగా విద్యుత్ అధికారుల కార్యాలయం ముందు ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

ఎన్నికల సమరానికి

# వైఎస్ఆర్ కాంగ్రెస్ సమాయత్తం

- ఈ నెల 26 నుంచి బస్సు యాత్ర - సామాజిక న్యాయ యాత్ర పేరుతో జనంలోకి
- నేడు ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతలతో భేటి



**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎన్నికలు ఉండవచ్చని అందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈనెల 26 తేది నుంచి సామాజిక న్యాయ యాత్ర పేరుతో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వేరువేరుగా బస్సు యాత్ర చేపట్టాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆ పార్టీ నేతలకు దిశ నిర్దేశం చేసిన నేపథ్యంలో రాయలసీమ జిల్లాల్లో బస్సు యాత్ర చేపట్టే విషయంలో వైసీపీ రీజనల్ ఇన్‌చార్జ, జిల్లా ఇన్‌చార్జ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నేతలతో సమాలోచనలు చేసేందుకు గురువారం అనంతపురం జిల్లా కేంద్రానికి రానున్నారు. ట్రబుల్ షూటర్‌గా గుర్తింపు ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం ఉదయం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్, ఇతర ముఖ్య నేతలతో బస్సు యాత్ర నిర్వహణపై సమాలోచనలు చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని, బస్సు యాత్ర పేరుతో జనంలోకి వెళ్లనున్నారు. ఇందులో భాగంగా వైసీపీ ఎమ్మెల్యేలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన ముఖ్య నేతలను కూడా బస్సు యాత్రలో కీలకంగా జనం ముందుకు తీసుకెళ్లనున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒకరోజు బస్సు యాత్ర నిర్వహించి ప్రతిరోజు ఒక చోట బహిరంగ సభ నిర్వహించి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లాలని వైసీపీ యోచిస్తోంది. ప్రతిరోజు నిర్వహించే సభలో 15వేల నుంచి 25వేల జనాన్ని సభలో సమీకరించాలని పార్టీ నేతలు అంటున్నారు. బస్సు యాత్రలో భాగంగా జగనన్న అమ్మఒడి, జగనన్న తోడు, జగనన్న విద్య దీవెన, జగనన్న విద్య కానుక, వైఎస్ఆర్ కాపు నేస్తం, వైఎస్ఆర్ రైతు నేస్తం, నాడునేడు పనులు సచివాలయాల ద్వారా ప్రజలకు కలిగిన మేలు తదితర సంక్షేమ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. రాయలసీమలో ఒక బస్సు యాత్ర, ఉత్తరాంధ్రలో ఒక బస్సు యాత్ర, కోస్తా జిల్లాల్లో ఒక బస్సు యాత్ర ఒకే రోజు ప్రారంభించాలని, మూడు ప్రాంతాల్లో ప్రతిరోజు సభలు నిర్వహించాలని వైసిపి సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసన సభ స్థానాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, ఇతర ముఖ్య నేతలతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమావేశం కానున్నారు. ఇందుకు గుత్తిరోడ్డులోని కెటిఆర్ ఫంక్షన్ హాలులో సమావేశ నిర్వహణ ఏర్పాట్లను వైసీపీ జిల్లా కన్వీనర్ పైలా నరసింహయ్య పర్యవేక్షించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశానికి ఎవరెవరు రావాలన్నది సంబంధిత ముఖ్యులకు ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఈ సమావేశానికి మీడియాను అనుమతిస్తారా లేదా అన్నది తెలియాల్సి ఉంది.

# రైతులకు అదనపు ఆదాయంపై అవగాహన కల్పించండి

-జిల్లా ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్



అధికారులతో సమీక్షిస్తున్న ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో రైతులకు అదనపుఆదాయంకల్పించేలా ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా అవగాహనకల్పించాలని శ్రీసత్యసాయిజిల్లా ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని కోర్టు హాలు నందు డిఆర్ఓ కొండయ్యతో పాటు వ్యవసాయ అనుబంధరంగాల అధికారులతో పలు పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, పాడిరైతులకు విరివిగా రునాలు అందజేయాలని, అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పశుసంవర్ధక శాఖ జెడి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రైతుపథకాలపై అవగాహన కల్పించి లబ్దిదారుల ఎంపిక త్వరితగతిన చేపట్టాలన్నారు. నదీపరివాహక ప్రాంతంలోని రైతులుఏఏ పంటలు పండిస్తున్నారో ఆరాతీశారు. భూగర్భజలాల సంబంధిత ఇంజనీర్ల ద్వారా 2023 సంవత్సరానికి సంబంధించి రబీ ప్రణాళికలు ఏ విధంగా చేపట్టాలో సమీక్షించారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని, పాడిరైతులకు ప్రభుత్వ అందించే రాయితీరుణాల గురించి తెలియపరచాలని, జగనన్న పాలవెల్లువ పథకం క్రింద షార్ట్‌టర్మ్ రుణాలకు రైతుల దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిసుబ్బారావు, సిపిఓ విజయ్‌కుమార్, హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీర్ గంగాధర్, సిరికల్చర్ జెడి పద్మావతి, వెటర్నరీ జెడిశుభదాస్, ఉద్యానవన శాఖ అధికారి, భూగర్భజలాల శాఖ అధికారి వినోద్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే..

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత



**అనంతపురం సిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని పేదలందరికీ కార్పోరేట్ తరహా వైద్యాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ సచివాలయం-2 ప్రాంగణంలోని ఓల్డ్ టౌన్ కస్తూర్బా స్కూల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ అందుతున్న వైద్య సేవలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో దేశంలో ఎక్కడా లేని విధంగావిద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందన్నారు. గతంలో వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి ఉంటే నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకే వైద్యాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ప్రతి ఇంటికీ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే బృందాలు వెళ్లి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆరోగ్య సురక్ష క్యాంపులకు రెఫర్ చేశారన్నారు. ఇక్కడ కూడా వివిధ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పరిధిలోని ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో భరోసా పెరిగింది అనేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణాల్లో కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో అనంతపురం రూరల్ సర్పంచు ఉదయ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఉపసర్పంచు సుమిత్ర, కార్పోరేటర్ బాబాఫక్రుద్దీన్, వైసీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ముత్యాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ఏమైనా పాకిస్తాన్‌లో ఉందా..

-నారా భువనేశ్వరిని కలవడానికి.. ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారు - మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో**

రాజమండ్రి ఆంధ్రప్రదేశ్‌లో ఉందా లేక పాకిస్తాన్‌లో ఉందా అని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రభుత్వాన్ని నిలదీశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు నేపథ్యంలో నారా భువనేశ్వరి రాజమండ్రిలో ఉంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెను కలిసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళ్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు రాజమండ్రికి వెళ్లకూడదంటూ రాప్తాడు నియోజకవర్గంలోని పలువురు నాయకులకు నోటీసులు ఇవ్వడంపై పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టు తర్వాత నిరసనలు తెలియజేస్తుంటే అడ్డుకున్నారని, మాతోపాటు చాలా మంది కార్యకర్తలు నాయకులపై కేసులు కూడా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపితే మీకున్న అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. టీడీపీ నాయకులు రాజమండ్రి వెళ్లకూడదని చెప్పడానికి అదేమైనా పాకిస్తాన్‌లో ఉందా అని నిలదీశారు. వైసీపీ పెద్దలు చెప్పినట్టుగా పోలీసులు అప్రజాస్వామికంగా నడుచుకుంటున్నారని కొంచమైనా వారు తమ విధుల గురించి ఆలోచించుకోవాలని సూచించారు. రాజమండ్రిలో మా పార్టీ నాయకులు ఏవైనా గొడవలు చేశారా లేక నారా భువనేశ్వరిని కలవకూడదని చెప్పడానికి ఏదైనా ఒక కారణం చెప్పాలని సునీత డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టు తరువాత టీడీపీ నేతలంతా తల్లడిల్లి పోతున్నారని ఈ క్రమంలో భువనేశ్వరిని కలిసి పార్టీ వెంట ఉంటామని చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీలో ఉన్న ఐక్యత, పట్టుదల చూసి భయంతోనే వైసీపీ ప్రభుత్వం ఇలా పోలీసులు ద్వారా నోటీసులు ఇప్పిస్తోందని విమర్శించారు.

# పోలీసుల అదుపులో అంతరాష్ట్ర దొంగలముఠా

-20 తులాల బంగారు,కెజీ వెండి, ఆరు ద్విచక్రవాహనాలు స్వాధీనం -జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి



స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి

**పుట్టపర్తి, అక్టోబర్ 18,ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో పలు చోరీల యందు కీలక పాత్ర పోషించిన అంతరాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఎస్పి వివరాలను వెల్లడిస్తూ, హిందూపురంకు చెందిన దాదాపీర్ (దాదు), కావడం మహేంద్ర, పరిగి మడలం పాతనర్సాపురం గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ అనే ముగ్గురు అంతరాష్ట్ర దొంగల సభ్యులను సిసిఎస్ స్పెషల్ బ్రాంచ్, నల్లమాడ సిఐలు మూడు బృందాలుగా విడిపోయి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు. వీరి వద్ద నుండి రూ.10 లక్షలు విలువ చేసే 20 తులా బంగారం, 7.5 లక్షలు విలువ చేసే కిలో వెండి, ఆరు ద్విచక్రవాహనాలు, రూ.7,500ల నగదుతో పాటు మొత్తం రూ.17.12 లక్షల విలువచేసే సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చోరీలకు పాల్పడితే ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేది లేదన్నారు. చోరీలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అమానిత వ్యక్తులు సంచరించే టప్పుడు పోలీసులకు తగు సమాచారం అందించడం ద్వారా నేరాలు అరికట్టవచ్చాన్నారు.

**రివార్డు అందించిన ఎస్‌పి.....**

ఈ ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, నల్లమాడ సిఐ రాజేంద్రయాదవ్, ఓడిసి ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు బి.వెంకటేశులు, ఆదినారాయణ, రమణ, సిసిఎస్ పోలీస్ సిబ్బంది మహమ్మద్ అలీ, సత్యనారాయణ నాయక్, మల్లికార్జున పవన్‌కుమార్, అనిల్‌నాయక్, నరేష్, మంజునాథ్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఆనంద్‌కుమార్, నరేష్, రెడ్డప్ప రెడ్డి, నరేష్, వెంకటరామిరెడ్డి, సిబ్బందిని ఎస్పి ఎస్వి.మాధవ రెడ్డి అభినందించడంతో పాటు రివార్డులను అందజేశారు.

# చంద్రబాబు ఆరోగ్యసమాచారాన్ని ప్రభుత్వం తక్షణమే బహిర్గతం చేయాలి



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యసమాచారాన్ని ప్రభుత్వం తక్షణమే బహిర్గతం చేయాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామంలో బాబుతో మేముసైతం అనే కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ దేవత సత్యమ్మకు పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టి చంద్రబాబు తొందరగా జైలు నుండి బయటకు రావాలని మొక్కుకున్నారు. అనంతరం పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడం లేదని, కుట్రపూరితంగానే చంద్రబాబును స్కిల్ స్కామ్ పేరిట అరెస్ట్ చేశారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన తప్పు తెలుసుకొని చంద్రబాబుకు తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని, వైసిపి ఫ్రభుత్వం చంద్రబాబు ఆత్మవిశ్వాసం, మనోధైర్యం దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే ఇలాంటి తుగ్లక్‌చర్యలకు పాల్పడుతున్నదన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలకు నాంది పలుకుతుంటే, సకల శాఖల మంత్రెమో వాటిని అమలుపరచడంపై దృష్టి పెడుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘువీరారెడ్డిని కలిసిన కర్ణాటక మంత్రి



కర్ణాటక మంత్రితో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో**

సిడబ్ల్యూసి మెంబర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డి స్వగృహంలో కర్ణాటక మంత్రి (కర్ణాటక రాష్ట్రం సహకారం వ్యవసాయ మార్కెటింగ్) శాఖ మంత్రి కెఎన్ రాజన్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ జి.జె.రాజన్న, కెపిసిసి సభ్యుడు మల్లికార్జునయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

# 'తెలుసు కదా' ప్రారంభం

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇటీవలే స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తమ ప్రొడక్షన్ నెంబర్ 30ని అనౌన్స్ చేసింది.. తెలుసు కదా.. అనే టైటిల్‌తో సోల్‌ఫుల్ లవ్‌స్టోరీగా రూపొందనున్న ఈచిత్రంతో ప్రముఖ స్టైలిస్ట్, కాస్ట్యూమ్స్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. గ్రాండ్ టైటిల్ గ్లింప్స్‌తో అందరినీ ఆకట్టుకున్నారు.. ఈ గ్లింప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో



టాప్ ట్రెండింగ్‌లో ఉంది.. బుధవారం హైదరాబాద్‌లో కోర్ టీమ్, పలువురు అతిథుల సమక్షంలో ఈ చిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది.. ముఖ్యఅతిథిగా నాచురల్‌స్టార్ నాని పాల్గొన్నారు.. తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. హీరోలు నితిన్, ఆది పినిశెట్టి స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలిషాట్‌కు హరీష్ శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఆది, నందినిరెడ్డి, కోన వెంకట్, వక్కంతం వంశీ, బొమ్మరిల్లు భాస్కర్, మల్లిక్ రామ్, సితార నాగవంశీ, నిర్మాత విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ బడ్జెటతో టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. రాశిఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. మరికొద్ది వారాల్లో ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు.

# 'అలా నిన్ను చేరి' ట్రైలర్

యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ జానర్‌లో వచ్చే చిత్రాలకు ఎక్కువగా క్రేజ్ ఉంటుంది.. అలాంటి ఓ చిత్రమే త్వరలో రాబోతోంది.. యంగ్ హీరో దినేష్‌తేజ్, అందాల తారలు హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'అలా నిన్నుచేరి'.. ఈసినిమాతో ఆడియెన్స్‌కు కొత్త అనుభూతిని ఇవ్వాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు.. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా



వ్యవహరిస్తున్నారు. సినిమా త్వరలో రిలీజ్ కానున్న తరుణంలో ప్రమోషన్స్ జోరు పెంచారు. ఈచిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈసందర్భంగా చిత్ర నిర్మాత కొమ్మాలపాటి సాయి సుధాకర్ మాట్లాడు తూ, ఇది ఫుల్‌మీల్స్ లాంటి సినిమా అన్నారు. మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తూనే ఉంటారనానరు.. లవ్‌స్టోరీలు ఎపుడూ సక్సెస్ అవుతాయన్నారు.. ఈసినిమాకు దినేష్ రైట్ ఛాయిస్ అన్పించిందన్నారు. క్యూటల్ లవ్‌స్టోరీకి క్యూట్ హీరోయిన్ పాయల్ కరెక్ట్ అన్పించిందన్నారు. అండర్ కంటెంట్‌గా ఓ మెసేజ్ ఉంటుందన్నారు.. ఆ పాత్రకు హెబ్బాపటేల్ న్యాయంచేసిందన్నారు. ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుందన్నారు. ఈచిత్రంప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో బెక్కెం వేణుగోపాల్, త్రినాధరావు నక్కిన, డైరెక్టర్ మారేష్ శివన్, దినేష్ తేజ్, హరి ప్రసాద్, ఆదిత్య మ్యూజిక్ నిరంజన్, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, కెమెరామెన్ ఆండ్రూ తదితరులు మాట్లాడారు.






న్యూ ఫొటో షూట్
దిశా నగార్కర్

వైనాట్ స్టూడియోస్, రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సగర్వంగా సమర్పిస్తున్న చిత్రం మార్టిన్ లూథర్ కింగ్.. మహాయాన మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు. ఈసినిమాలో సంపూర్ణేష్‌బాబు, వికె నరేష్, శరణ్య ప్రదీప్ వంటి ప్రతిభావంతులైన నటీనటులు నటించారు.. వెంకటేష్ మహా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే, డైలాగులు అందించటంతోపాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. అంతేకాదు.. ఈసినిమాలో ఆయన ముఖ్యపాత్ర పోషించటం విశేషం. వినోద ప్రధానంగా రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్రం అక్టోబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ట్రైలర్‌ను బుధవారం సాయంత్రం విడుదల చేశారు. కనీసం తన పేరేంటో కూడ తెలియని చెప్పులు కుట్టే వ్యక్తిగా సంపూర్ణేష్‌బాబు పాత్రను పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. అతనికి మార్టిన్ లూథర్ కింగ్ అనే పేరు పెట్టటం ఆసక్తికరంగా ఉంది.. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని పలు నగరాల్లో ముందస్తు ప్రీమియర్ షోలు ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో బుధవారం సీనియర్ నటుడు వికె నరేష్ చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**మార్టిన్ లూథర్ కింగ్.. ఎలా ఉండబోతోంది? ఇందులో కింగ్ ఎవరు అవుతారు?**

కింగ్ ఎవరు అవుతారు అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.. వెంకటేష్ మహాతో నా ప్రయాణ ఉమామహేశ్వర ఉగ్రరూపస్య నుంచి మొదలైంది.. ఇది యువ దర్శకుల యుగం. చాలా మంచి సినిమా చేశాం.. మంచి సందేశంతో కూడిన వినోదాత్మకంగా సాగే సినిమా ఇది.. వినోదం, సందేశం కలిసి రావటం చాలా అరుదు.. ఇప్పటికే ఈసినిమా ప్రీమియర్లు మొదలుపెట్టాం.. సినిమా మీద ఎంతో నమ్మకం ఉంటేనే కానీ, ఇలా ముందు గానే ప్రజలకు చూపించి సినిమాను విడుదల చేయరు.. నేను వరంగల్‌లో చూశాను. మహిళలు, యువత అన్నివర్గాల ప్రేక్షకులతో థియేటర్ నిండిపోయింది. ప్రారంభం నుంచి చివరి వరకు ఎంజాయ్ చేస్తూనే ఉంటారు.



## సినిమా అనేది రాజకీయాలకు బాణం లాంటిది

**మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకునే తరహా పాత్ర నేను చేశాను.. గ్రామ సర్పంచ్ వారసత్వం కోసం పరితపించే పాత్ర.. నా వయసుకంటే దాదాపు 20 ఏళ్ల తక్కువ వయసున్న పాత్రలో నటించాను.. అలాగే మహా పాత్ర మరో వర్గం. అసలు రాజకీయం గ్రామాల్లోనే జరుగుతుంది.. దాన్ని ఆధారంగా చేసుకుని తీసిన సినిమా ఇది.. నిజంగా ఒక వెనుకబడిన గ్రామానికి వెళ్లి సినిమా చిత్రీకరించాం.. ఈసినిమాకు బలం వెంకటేష్ మహా స్క్రిప్టు, దాన్ని దర్శకురాలు పూజ అద్భుతంగా తెరకెక్కించారు. నాకు, సంపూ, మహాతోపాటు చాలా మందికి ఈసినిమా లైఫ్ అవుతుంది.. ఒక మహిళా దర్శకురాలు (దివంగత విజయనిర్మల) కొడుకుగా పూజ దర్శకత్వంలో నటించటం సంతోషంగా ఉంది.

**మాతృక సినిమా మండేలా చూశారా?**

ఇది రీమేక్ కంటే కూడ స్ఫూర్తిపొంది తీసిన సినిమా.. ఎందుకంటే మన తెలుగు రాజకీయాలు, మన నేటివిటీకి తగ్గట్టుగా తీసిన సినిమా ఇది.. దీన్ని ఓ కొత్త సినిమాగా చూడొచ్చు... సరిగ్గా ఎన్నికల సీజన్‌లో విడుదల అవుతోంది.. యువతను ఈసినిమా బాగా మెప్పిస్తుందని అనుకుంటున్నాను.. ప్రీమియర్స్ సమయంలో ప్రేక్షకులకు కిరీటాలు ఇచ్చి, మీకు మీరు కింగ్ అన్పించినపుడు కిరీటం పెట్టుకోమని చెప్పారు.. ప్రేక్షకులు నిజంగానే సినిమాను ఆస్వాదిస్తూ కిరీటాలు పెట్టుకుంటున్నారు.. అది కొత్తగా అన్పించింది. ప్రస్తుతం స్వార్థం, కక్షలతో రాజకీయాలు నిండిపోయాయి... సినిమా అనేది రాజకీయాలకు బాణం లాంటిది.. సినిమా ద్వారా ఎంతో చెప్పొచ్చు. ఇక నుంచి నేను ఏదైనా మంచి చెప్పాలనుకుంటే సినిమా ద్వారానే చెప్పాలి అనుకుంటున్నాను.. మార్టిన్ లూథర్‌కింగ్ కూడ ప్రస్తుతం రాజకీయ పరిస్థితులను కళ్లకుకట్టినట్టు చూపిస్తుంది. ఈసినిమాలో నేను భాగం కావటం సంతోషంగాఉంది.

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీకృష్ణ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వరరావు.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. మయాంక సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లు.. ఈచిత్రం అక్టోబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మీడియాతో మాట్లాడారు.

# నా ఆల్ టైం ఫేవరేట్ మూవీగా ఉంటుంది...

**'టైగర్ నాగేశ్వరరావు' బయోపిక్‌ను దేశవ్యాప్తంగా చూపించాలని అనుకోవటానికి కారణం?**

బయోపిక్స్ జనరల్‌గా నాయకులు, క్రీడాకారులు, ప్రముఖులపై చేస్తారు. అయితే ఒక దొంగకి బయోపిక్ ఎందుకు చేశామో సినిమాచూసినపుడు అర్థమవుతుంది.. ఒక మనిషి దొంగ ఎందుకయ్యాడు? దొంగ అయిన తర్వాత ఏం చేశాడు? వీటన్నిటికీ కారణలు ఉంటాయి... ఇవన్నీ ఈ బయోపిక్‌లో ఉంటాయి.. కంటెంట్ బేస్డ్, అన్‌టోల్డ్ స్టోరీస్ చెప్పాలనేది అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ లక్ష్యం... టైగర్ నాగేశ్వరరావు కూడ పవర్‌ఫుల్ కంటెంట్ ఉన్న సినిమా..



**ఈ బయోపిక్ చేయటానికి నాగేశ్వరరావు కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నారా?**

ఈ కథ చేసినపుడే దర్శకుడు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను సంప్రదించి, వివరాలు తెలుసుకుని వారి అనుమతి తీసుకున్నారు.

**ఒకేసారి మూడు పెద్దసినిమాలు వస్తున్నాయి కదా.. ఈ పోటీని ఎలా చూస్తారు?**

మేం ముందు అనుకున్నట్టుగా రిలీజ్ ప్లాన్ చేసుకున్నాం.. పండక్కి మూడు పెద్దసినిమాలు రావటం సహజమే.. మా ప్రోడక్ట్, కంటెంట్‌పై చాలా నమ్మకంగా ఉన్నాం.. అలాగే మా ప్రేక్షకులపై నమ్మకం ఉంది.. తప్పకుండా సినిమాగా గొప్పగా ఆదరిస్తారు.. నార్త్‌లో కూడ అద్భుతమైన స్పందన వచ్చింది.

**ఇది మీ బ్యానర్‌లో చాలా భారీ బడ్జెట్ సినిమా కదా.. మొదలుపెట్టినపుడు రిస్క్ అనుకున్నారా?**

కథకు ఏం కావాలో అది వందశాతం ఇస్తాను.. అలా ఇస్తేనే అవుట్ కమ్ ఇంత అద్భుతంగా వస్తుంది.. సినిమా నిర్మాణంలో ఎపుడూ రాజీపడను.

**మీరు ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలు చేశారు. దర్శకుడు వంశీకి ఇదే తొలి పాన్‌ఇండియా మూవీ .ఎలాంటి సూచనలు ఇచ్చారు?**

అన్నీ కలిసి నిర్ణయాలు తీసుకుంటాం.. మా మధ్య డైరెక్టర్, ప్రొడ్యూసర్ అనుబంధం కంటే ఒక బ్రదర్స్ రిలేషన్ ఉంది.. ఆ రిలేషన్‌తోనే ముందుకెళ్లాం.. ఇదివరకే చాలా సార్లు చెప్పాను.. ఈసినిమాకు దర్శకుడే కాదు.. నిర్మాతగా కూడ ఆయన బాధ్యత తీసుకుని చేశారు.

**రవితేజ ఈసినిమా కోసం చాలా హార్డ్ రిస్క్ తీసుకున్నారు కదా?**

రవితేజగారు అద్భుతంగా సపోర్ట్‌చేశారు..చాలా హార్డ్‌వర్క్ చేశారు. యాక్షన్ సీక్వెన్సులన్నీ అయనేచేశారు.. ఆయన చేతికి గాయమైనప్పటికీ ప్రొడక్షన్‌కి ఎంతో సపోర్ట్‌చేస్తూ షూటింగ్‌కి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేశారు. టైగర్ నాగేశ్వరరావు నా ఆల్‌టైం ఫేవరేట్ మూవీగా నిలిచిపోతుంది.. ఈ జర్నీ చాలా డిఫరెంట్.. మెమరబుల్. మంచి ప్రోడక్ట్ తీసుకురావాలని సమిష్టి కృషితోనే ఈసినిమాచేశాం..

**హిందీలో కూడ జోరుగా ప్రచారం చేశారుకదా.?**

టైగర్ నాగేశ్వరరావు మీ డ్రీం ప్రాజెక్టు.. మొదటి నుంచి ఈసినిమా ప్రచారంపై ప్రత్యేక దృష్టిపెట్టాం.. తెలుగులో ఫస్ట్ లుక్ రాజమండ్రిలో గ్రాండ్‌గా లాంచ్ చేశాం.. తర్వాత నార్త్‌లో ట్రైలర్‌ను లాంచ్ చేశాం.,.. మీ డ్రీమ్ ప్రాజెక్టుకి ఏం చేయాలో అన్నీ చేశాం.. నార్త్ నుంచి కూడ అద్భుతమైన స్పందన ఉంది.

**నేషనల్ అవార్డు అందుకోవటం ఎలా అన్పించింది?**

ఆనందంతో కన్నీళ్లు వచ్చాయి.. వచ్చిన మూడేళ్లలో నిర్మాతగా జాతీయ అవార్డు అందుకోవటం మా సంస్థకు ఎంతో గౌరవాన్ని తెచ్చింది.. ఇంతకటే నిర్మాత ప్రేక్షకులు, దేవుడు నుంచి ఏం కోరుకోవాలి.

**నోలో సినిమాల జర్నీ మొదలుపెట్టారు.. తర్వాత మీ ప్రయాణం ఇలానే ఉంటుందా?**

ప్రాజెక్టుఎలా కుదిరితే అలా ఉంటుంది.. త్వరలో మరోబయోపిక్ అనౌన్స్ చేస్తున్నాం. ఇది కూడ చాలా సర్‌ప్రైజ్‌గా ఉంటుంది.

# 'కీడా కోలా'ను ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు: రానా

తన తొలి రెండు చిత్రాలు పెళ్లిచూపులు, ఈ నగరానికి ఏమంది.. బ్లాక్‌బస్టర్ విజయాలతో అందరి ప్రశంసలు అందుకున్న దర్వకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడో చిత్రంగా క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా'తో వస్తున్నారు.. న్యూ కమ్మర్స్‌తోకలిసి హాస్యబ్రహ్మ బ్రహ్మానందం ప్రధానపాత్రలో ఒకయూనిక్ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు. ఇప్పటికే విడుదలైన క్యారెక్టర్ పోస్టర్లు, టీజర్‌తో ఈసినిమాపై మంచి ఆసక్తి నెలకొంది.. బుధవారం ట్రైలర్‌ను హీరో రానా దగ్గుబాటి ఆవిష్కరించారు.. ఈసందర భంగా రానా మాట్లాడారు.. తాము అనుకున్న కథను బలంగా నమ్మి, కథకు కథనానికి కట్టుబడి సినిమాలు తీసే ఫిల్మ్ మేకర్స్ చాలా అరుదుగా ఉంటారన్నారు.




తరుణ్‌భాస్కర్ కూడ అలాంటి అరుదైన దర్శకుడు అని అన్నారు. ఒరిజినల్ సినిమాలు చేసే తరుణ్ లాంటి ఫిల్మ్‌మేకర్ తెలుగు పరిశ్రమలో ఉండటం ఒ గౌరవగా భావిస్తానని అన్నారు. కీడాకోలా చిత్రాన్ని తరుణ్ చూపించినపుడు చాలా నవ్వుకున్నానని అన్నారు.. ప్రేక్షకులు కూడ ఎంజాయ్ చేస్తారనే నమ్మకం ఉందన్నారు. నవంబర్ 3న సినిమా వస్తోందని తెలిపారు. తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, క్రైమ్ కామెడీ జాన్ నాకు ఇష్టమైన జోనర్ అని అన్నారు. ఈజోనర్‌లో సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉండేదని అన్నారు. చిత్రీకరణలో చాలా ఎంజాయ్ చేశామన్నారు. ఇందులో కొత్తదనం ఉంటుందన్నారు. సినిమా అంతా వినూత్నంగా ఉంటుందన్నారు. ఫ్యామిలీ, స్నేహితులతో కలిసి వెళ్లండి కచ్చితంగా ఎంజాయ్ చేస్తారని అన్నారు. ఇందులో పాత్రలన్నీ వియర్డ్‌గా ఉంటాయన్నారు. అందులోనే ఫన్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో చైతన్య రావు మదాడి, రాగ్ మయూర్, నిర్మాతలు తదితరులు మాట్లాడారు.



లేటెస్ట్ మూవీ లుక్:
'జపాన్'లో
హీరో కార్తి